# ప్రసిద్ధమైన సేవాధారిగా అయ్యే విధి.......22-1-84

జ్ఞానసాగరుడు, శివబాబా, తన యొక్క కులదీపకులైన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా స్థిరంగా వెలుగుతూ ఉండే దీపాల యొక్క దీపమాలను చూస్తున్నారు. ప్రతి ఒక దీపం ఎలా అచంచలంగా, నిర్విఘ్నంగా, తమ జ్యోతితో విశ్వానికి వెలుగునిస్తుంది! అని. ఈ దీపాల వెలుగు ఆత్మను మేల్కొల్పే వెలుగు. విశ్వం యొక్క సర్వాత్మల ముందు ఏదైతే అజ్ఞానం ఆవరించి ఉందో, దానిని తొలగించేటందుకు స్వయం మేల్కొని మరియు ఇతరులను మేల్కొల్పుతున్నారు, అంధకారం కారణంగా అనేకరకాలైన ఎదురుదెబ్బలు తినేవారు వెలుగుతున్న మీ దీపాల వైపు చాలా ప్రేమగా చూస్తున్నారు. వెలుగు యొక్క కోరికతో, అవసరంతో దీపాలైన మీ వైపు చూస్తున్నారు.ఇలా అంధకారంలో భ్రమించే ఆత్మలకు జ్ఞానమనే వెలుగునివ్వండి. ఇంటి, ఇంటిలో దీపం వెలగాలి. (కరెంటు ఆరిపోయింది) ఇప్పుడు కూడా చూడండి, చీకటి ఇష్టమనిపిస్తుందా? వెలుగే ఇష్టమనిపిస్తుంది కదా! ఇలా బాబాతో సంబంధం జోడింపచేయండి, సంబంధం జోడించే జ్ఞానం ఇవ్వండి.

డబల్‌విదేశీయులందరు రిఫ్రెష్ అయ్యి అంటే శక్తిశాలి అయ్యి, లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి జ్ఞానస్వరూపంగా, శక్తిశాలిగా అయ్యి విజయవంతంగా అయ్యి మరలా వచ్చేటందుకు సేవాస్థానాలకు వెళ్తున్నారు.వెళ్ళటం అంటే సఫలతాస్వరూపం యొక్క పాత్రను అభినయించి ఒకరి నుండి అనేకులుగా అయ్యి రావాలి. మీ పరివారం యొక్క ఇతరాత్మలను బాబా ఇంటికి తీసుకువచ్చేటందుకు వెళ్తున్నారు.ఎలా అయితే హద్దులో యుద్ధం చేసే వీరులు బాహుబలం, విజ్ఞానబలం కలిగిన వీరులు సర్వ శస్త్రాలతో అలంకరించుకుని యుద్ధమైదానంలోకి విజయీ మెడల్ తీసుకునేటందుకు వెళ్తారో అదేవిధంగా ఆత్మికవీరులైన మీరందరూ విజయీజెండా ఎగరవేసేటందుకు సేవామైదానంలోకి వెళ్తున్నారు.ఎంతెంత విజయీగా అవుతారో అంతంతగా బాబా ద్వారా స్నేహం, సహయోగం, సమీపత, సంపూర్ణత యొక్క విజయీ మెడల్స్ పొందుతారు.ఇప్పటి వరకు ఎన్ని మెడల్స్ లభించాయి అనేది పరిశీలన చేసుకోండి.ఏవైతే విశేషతలు లేదా బిరుదులు ఇస్తున్నారో ఆ మెడల్స్ ఎన్ని ధారణ చేసారు అని పరిశీలన చేసుకోండి. విశేషమైన బిరుదుల యొక్క జాబితా తీసారు కదా! ఆ జాబితాను ఎదురుగా ఉంచుకుని ఈ అన్ని మెడల్స్ నేను పొందానా? అని పరిశీలన చేసుకోండి.ఇప్పుడైతే ఇవి కొద్దిగానే తీసారు కానీ తక్కువలో తక్కువ 108 బిరుదులు ఉండాలి. మీ యొక్క ఇన్ని మెడల్స్‌ను చూసి నషాలో ఉండండి. ఎన్ని మెడల్స్‌తో అలంకరించబడి ఉన్నారు! వెళ్ళటం అంటే విశేషకార్యం చేసి క్రొత్త క్రొత్త మెడల్స్ తీసుకుంటూ ఉండాలి. ఏవిధమైన కార్యమో ఆవిధమైన మెడల్స్ లభిస్తాయి. కనుక ఈ సంవత్సరం సేవకు నిమిత్తమైన ప్రతి ఒక బిడ్డ ఈ లక్ష్యం పెట్టుకోవాలి - ఏదోక క్రొత్తదనం యొక్క విశేషకార్యం అంటే అది ఇప్పటి వరకు డ్రామాలో దాగిఉన్న మరియు నిర్ణయమైన ఆ కార్యాన్ని ప్రత్యక్షం చేయాలి. లౌకిక కార్యంలో కూడా ఎవరైనా విశేషకార్యం చేస్తే వారు ప్రసిద్ధమైనవారిగా అవుతారు. నలువైపుల విశేషతతో పాటు విశేషాత్మ యొక్క పేరు ప్రసిద్ధమౌతుంది. నేను విశేషమైనకార్యం చేయాలి అని ప్రతి ఒక్కరు భావించండి. విజయం యొక్క మెడల్ తీసుకోవాలి. బ్రాహ్మణపరివారం మధ్యలో విశేష సేవాధారుల జాబితాలో ప్రసిద్ధమైనవారిగా అవ్వాలి. ఆత్మికనషాలో ఉండాలి.


Created by Universal Document Converter

పేరు యొక్క నషాలో కాదు. ఆత్మికసేవ యొక్క నషాలో నిమిత్తం మరియు నిర్మాణం యొక్క సర్టిఫికెట్‌తో ప్రసిద్ధమైనవారిగా అవ్వాలి.

ఈరోజు డబల్‌విదేశీ గ్రూప్ విజయీ అయ్యి విజయీ స్థలానికి వెళ్ళేటందుకు శుభాకాంక్షల యొక్క సమారోహం. ఎవరైనా విజయీ స్థలానికి వెళ్తున్నప్పుడు చాలా అట్టహాసంగా సంతోషం యొక్క బాజాల గర్జనతో విజయీ తిలకం పెట్టి అభినందనలు తెలుపుతారు. వీడ్కోలు చెప్పటంకాదు, అభినందనలు తెలుపుతారు. ఎందుకంటే బాప్‌దాదాకి మరియు పరివారానికి తెలుసు, అటువంటి సేవాధారులకు విజయం నిశ్చితమై ఉంది అని. అందువలనే అభినందనల సమారోహం జరుపుతారు. విజయం లభించే ఉంది కదా! కేవలం నిమిత్తంగా అయ్యి పునారావృత్తం చేయాలి ఎందుకంటే నిమిత్తంగా అయ్యి చేయటం ద్వారా పొందుతారు. ఎవరైతే నిమిత్తంగా కర్మ చేస్తారో వారికి ప్రత్యక్షఫలం నిశ్చితమై ఉంటుంది. ఈ నిశ్చయం యొక్క ఉత్సాహ,ఉల్లాసాలతో వెళ్తున్నారు, ఎందుకంటే ఇతరులను అధికారిగా తయారుచేసి తీసుకువచ్చేటందుకు. అధికారమనే లెక్కలేనంత ఖజానాను మహాదాని అయ్యి దాన,పుణ్యాలు చేసేటందుకు వెళ్తున్నారు. ఇప్పుడు పాండవులు ముందు వెళ్తారో, శక్తులు ముందు వెళ్తారో చూస్తాను. విశేషంగా క్రొత్త కార్యం ఎవరు చేస్తారు! అని. వారికే మెడల్ లభిస్తుంది. విశేషసేవకు నిమిత్తఆత్మలను తయారుచేయండి లేదా సేవాస్థానాన్ని ఇంకా వృద్ధి చేయండి లేదా నలువైపుల పేరు ప్రసిద్ధి చేయటానికి విశేషకార్యం చేసి చూపించండి లేదా పెద్ద గ్రూప్‌ని తయారుచేసి బాప్‌దాదా ఎదురుగా తీసుకురండి ఇలా ఏ రకమైన విశేషసేవ చేసినా విజయం యొక్క మెడల్ లభిస్తుంది. 84లోనే లభిస్తుంది. ఎందుకంటే డిశంబర్‌లో క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు అందరు వస్తారు కదా! స్వయం రాకపోయినా కానీ సమాచారం వస్తుంది. ఇలా విశేషకార్యం చేసేవారికి అందరి సహయోగం కూడా లభిస్తుంది. వారే స్వయంగా టికెట్ కూడా ఇస్తారు. ఆదిలో మీరు సేవకి వెళ్ళినప్పుడు సేవ చేసి వచ్చేటప్పుడు ఫస్ట్‌క్లాస్‌లో ప్రయాణం చేసి వచ్చేవారు మరియు ఇప్పుడు టికెట్ కూడా తీసుకుంటున్నారు మరియు రెండవ,మూడవ తరగతిలోకి వెళ్ళిపోతున్నారు. అలా ఏదోక సహయోగుల సేవ చేయండి, అన్నీ జరుగుతాయి. సేవాధారులకు సాధనాలు కూడా లభిస్తాయి. అర్థమైందా! అందరు సంతుష్టం అయ్యి విజయీగా అయ్యి వెళ్తున్నారు కదా! ఏవిధమైన బలహీనతను మీ వెంట తీసుకువెళ్ళటం లేదు కదా! బలహీనతలను స్వాహా చేసి శక్తిశాలి ఆత్మలుగా అయ్యి వెళ్తున్నారు కదా! ఏ బలహీనత ఉండిపోలేదు కదా! ఒకవేళ ఏదైనా బలహీనత ఉండిపోతే విశేష సమయం తీసి సమాప్తి చేసుకుని వెళ్ళాలి.

ఇలా సదా అచంచలంగా, వెలిగే దీపంగా అయ్యి సదా జ్ఞానమనే వెలుగు ద్వారా అంధకారాన్ని తొలగించే వారికి, ప్రతి సమయం సేవ యొక్క విశేషతలో విశేషపాత్ర అభినయించేవారికి, బాబా ద్వారా లభించిన మెడల్స్‌ను ధారణ చేసేవారికి, సదా విజయం నిశ్చితం అనే నిశ్చయంలో ఉండేవారికి, ఇలా అవినాశి తిలకధారులకు, సదా సర్వప్రాప్తి సంపన్నులకు, సంతుష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter